విశాలాంధ్ర కృష్ణా జిల్లా

నేడు కులగణనపై అభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో ఈనెల 27 నుండి కుల గణన ప్రారంభం కానున్న దృష్ట్యా ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో కులగణనపై అభిప్రాయ, సలహాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లాలోని జడ్పిటీసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు తదితర ప్రజా ప్రతినిదులు పాల్గొంటారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ తదితర సంఘాల నాయకులు, మేధావులు, న్యాయవాదులు, ప్రజలు విరివిగా ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలు సలహాలు సూచనలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు యలమర్రు విద్యార్థులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఖోఖో సబ్ జూనియర్స్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఈ క్రింది విద్యార్థులు బి చరిత, ఎస్ సుప్రజ, డి యోగిత, బి దేవదానం, నరేంద్ర లు గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరుగు పోటీలలో పాల్గొననున్నారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పి ఎస్ సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎంహెచ్ బేగ్, పి సత్యనారాయణ, ఎస్ కరుణకుమార్, జి మురళికృష్ణ, పి అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యుడు 'సూరపునేని మృతి

విశాలాంధ్ర-కూచిపూడి : భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ సభ్యులు సూరపనేని చినవెంకటేశ్వరరావు (82) ఆయన స్వగ్రామమైన పెనుముత్స గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి మృతి చెందారు. వయస్సు రీత్యా అనారోగ్యంగా ఉన్న ఆయన ఆ గ్రామంలోని తొలితరం కమ్యూనిస్టు యోధులైన దండమూడి బాలకృష్ణ, సబ్బన్న తదితరులతో కలిసి అనేక పోరాటాలలో పాల్గొన్నారు. ఆయన మృతి వార్త తెలియగానే సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు బుధవారం ఉదయం ఆయన మృతదేహంపై అరుణ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈయనతో పాటు పార్టీ సభ్యులు గొట్టిపాటి నాగేశ్వరరావు, పామర్తి వెంకటేశ్వరరావు, అర్జా మల్లేశ్వరరావు, కూచిపూడి శాఖ కార్యదర్శి కొండా నాగేశ్వరరావు లతోపాటు పలువురు హాజరై నివాళులర్పించారు. ఈయనకు భార్య మాణిక్యమ్మ, ఇద్దరు కుమార్తెలు, మనుమలు మనవరాళ్ళు ఉన్నారు.

వివాహిత మృతి కేసులో ముద్దాయిలకు రిమాండ్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి గ్రామంలో వరకట్నం వేధింపులతో మృతి చెందిన పెదపూడి కోదండ రామాలయం అర్చకుడు భార్య పెనుమూడి గాయత్రి సంఘటనలో ముద్దాయిలను అరెస్ట్.చేసికోర్టుకు హాజరు పరచామని కూచిపూడి ఎస్సై డి .సందీప్ తెలిపారు. ఈ సంఘటనలో గుడివాడ పి. శ్రీకాంత్ ముద్దాయిలను అదుపులోకి తీసుకొని విచారణ అనంతరం మొవ్వ జె.ఎఫ్. సీ.ఎం. కోర్టులో మంగళవారం రాత్రి హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. ఈనెల 12వ తేదీ తెల్లవారుజామున ఆమె మృతికి కారకులైన పెనుమూడి స్వాతికిరణ్(భర్త), పెనుమూడి బాబురావు (మామ) లను అవనిగడ్డ జైలుకి, పెనుమూడి లలిత కుమారి (అత్త)ని మచిలీపట్నం సబ్ జైలుకి బుధవారంపంపినట్లు వివరించారు.

26 నుంచి వికసిత్ 'భారత్ సంకల్పయాత్ర'

విజయవంతం చేయాలి : రామచంద్రుడు

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఈనెల 26వ తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 26వ తేదీ వరకు జిల్లాలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వంచే జిల్లా ప్రభారి (ఇంఛార్జి) అధికారిగా నియమించబడిన కేంద్ర సెన్సెస్ ఆపరేషన్ డైరెక్టర్ ఎం రామచంద్రుడు జిల్లా అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబుతో కలిసి నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్ లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంపై జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లా పంచాయతీ అధికారి కార్యక్రమ నోడల్ అధికారి నాగేశ్వర్ నాయక్ వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం విశేషాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. అనంతరం జిల్లా ప్రభారి ఎం రామచంద్రుడు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన కేంద్ర ప్రభుత్వం సమావేశం నిర్వహించి కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని నిర్ణయించిందన్నారు. ప్రతి రాష్ట్రానికి నోడల్ అధికారులను నియమించిందన్నారు. అంతేకాకుండా ఆ సంక్షేమ పథకాల వివరాలను ప్రజలందరికీ విస్తృతంగా తెలియజేసి వారిలో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయవలసి ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారుల విజయ గాధలను వివరిస్తూ వాటిని పక్కాగా డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. మొదటి దశలో నవంబర్ 26 నుంచి వచ్చే సంవత్సరం జనవరి 26 తేదీ వరకు రెండు నెలలు జరగనున్న ఈ కార్యక్రమానికి జిల్లాకు నాలుగు వాహనాలను కేటాయించడం జరుగుతుందని, ఉదయం మధ్యాహ్నం మొత్తం కేటాయించిన గ్రామాల అంతా తిరిగి సంక్షేమ పథకాలు ఎలా వివరించాలో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని, అన్ని స్థాయిల్లోనూ కమిటీలు, శిక్షణా తరగతులు ఏర్పాటు ఎలా అమలు అవుతున్నాయో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అన్ని కార్యక్రమాలు ఈనెల 21వ తేదీ కల్లా పూర్తి కావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పి రాజబాబు మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా, మండల,పట్టణ స్థాయి కమిటీలతో పాటు గ్రామ స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సజావుగా అమలు అయ్యేందుకు వీలుగా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ కిందిస్థాయి వరకు ఎంతగానో తోడ్పడుతోందన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమర్థవంతంగా అమలు చేసేందుకు కార్యోన్ముఖులు కావాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెద్ది రోజా, జెడ్పి సీఈవో వి. జ్యోతిబసు, డిఆర్డిఏ డ్వామా పిడీలు పిఎస్ఆర్ ప్రసాదు, సూర్యనారాయణ, డి ఈ ఓ తహేరా సుల్తానా, డీఎస్ఓ పార్వతి, సిపిఓ బద్రి నారాయణ, జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి వెంకటరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, ఐసిడిఎస్ పి డి సువర్ణ, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, ఎల్డీఎం జయవర్ధన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సహకారం మన భారతీయ సంస్కృతి : విజయలక్ష్మి

విశాలాంధ్ర-గుడివాడ : సహకార భావన మన భారతీయ సంస్కృతి, సంప్రదాయలని జీవన విధానంలో తరతరాలుగా యిమిడి ఉన్ననది సహకారం ఒక ఉత్కృష్టమైన నాధమని గుడివాడ సహకర విభాగ అధికారిణి, డి.విజయలక్ష్మి అన్నారు. బుధవారం ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ) అధ్వర్యంలో 70వ అంతర్జాతీయ సహకార వారోత్సవాలను ఘనంగా ప్రారంభించరు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన సహకర వారోత్సవాల జెండాను సహకర విభాగా అధికారిణి, రాష్ట్ర సహకర యూనియన్ విద్యాధికారి కె.భోజరంగరాజులు ఆవిష్కరించారు. బ్యాంకు ప్రగతిని వివరించారు. సహకార ఉద్యమ ఆవిర్భావం గురించి, సహకార వారోత్సవ ప్రాముఖ్యత గురించి, సహకార పతాకంలోని రంగుల విశిష్టత గురించి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు సానా భోగేశ్వరరావు, దారం నరసింహారావు, ఆర్.సుబ్రహ్మణ్యేశరరావు, శంభంగి రంగారావు, అబ్దుల్ రహీం. కె.రవికుమార్, బ్యాంకు సిఇవో టి.ఎస్.ఎస్.ఆర్ చౌదరి, అసిస్టెంట్ రిజిస్ట్రర్ హరనాధబాబు, సహకారశాఖ, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది జగనన్న ప్రభుత్వమే : ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ : 2024లో జరగనున్న సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు రెండవ సారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టనున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సింహాద్రి విలేకరులతో బుధవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ డెల్టా ఆధునీకరణ పనులకు రూ.165 కోట్లతో అవుట్‌ఫాల్‌సూయిస్ లు నిర్మాణం చేయాల్సి ఉండగా అవసరం లేని ప్రాంతాల్లో వంతెన నిర్మాణం చేపట్టారని అభివృద్ధిపై బుద్ధప్రసాద్‌కు అవగాహన లేదని సింహాద్రి అన్నారు. ప్రజలు ముందు ముందు వైయస్ఆర్ పార్టీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 4 సంవత్సరాల పాటు ఎక్కడ ఉన్నాడో తెలియని బుద్ధప్రసాద్ ఎన్నికలు సమీపిస్తుండగా టిక్కెట్ రాదేమోనన్న భయంతో నేడు ప్రజల ముందుకు వచ్చి అరాచకాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఎం.పి.పి తుంగల సుమతీ , జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, పులిగడ్డ ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పెదప్రోలు పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు ఆదిరాంబాబు, మాజీ ఉపసర్పంచ్ గాజుల జయగోపాల్, లంకమ్మ అమ్మవారి దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ అన్నపరెడ్డి రామదాసు, మండల యూత్ కన్వినర్, చింతలపూడి బాలభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో జ్ఞానాభివృద్ధి - సోమసందరావు

విశాలాంధ్ర-గుడివాడ : పుస్తక పఠనం ఎంతగానో దోహదం చేస్తుందని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల విశ్రాంత తెలుగు శాఖధిపతి డా॥కొడాలి సోమ సుందరరావు తెలిపారు. బుధవారం షా గులాబ్ చంద్ ప్రధమశ్రేణి శాఖ గ్రంథాలయములో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో రెండవ రోజు పుస్తక ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సమాజం నుండి కొంత జ్ఞానాన్ని నేర్చుకుని పుస్తక పఠనం ద్వారా దానిని మరింత అభివృద్ధి చేసుకుంటారన్నారు. ఎందరో మహానుభావులు తమ జీవితాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో గ్రంథాలయాల పుస్తకాలు ఎంతగానో ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బీరం వెంకటరమణ, తెలుగుభాష వికాస సమితి అధ్యక్షులు డి ఆర్.బి.ప్రసాద్ , గ్రంథాలయ సిబ్బంది టి.ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు

రాజేంద్రనగర్‌లో గ్రంథాలయం వారోత్సవాలు సందర్భంగా స్థానిక రాజేంద్రనగర్‌లో మాజీ ఉద్యోగి అవిరినేని వెంకటేశ్వరరావు గ్రంథాలయ పితామహకుడు అయ్యంకి వెంకటరమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయధికారి పి.శాంతి, నిర్వహులు అట్లూరి తిరుమలరావు, గుర్రం వెంకటేశ్వరరావు, వై.సరోజ. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి - రావి

విశాలాంధ్ర-గుడివాడ : ప్రతి నాయకుడు, కార్యకర్త రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలనీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బాబు షురిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం 8వ వార్డులోని 74,75 బూత్‌లలో నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఏ విధంగా ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇస్తుందో తెలియజేయలన్నారు. ఈకార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, క్లస్టర్ ఇన్‌చార్జి ముళ్ళపూడి రమేష్‌చౌదరి, బూత్ ఇంఛార్జులు అర్పేపల్లి పాండు, శేషుబాబు, యర్రంశెట్టి చంద్రమౌళి, వార్డు నాయకలు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనమే విద్యార్థుల 'మనోవికాసానికి సోపానం'

విశాలాంధ్ర-కూచిపూడి : పుస్తక పఠనంతో విద్యార్థులలో మానసిక వికాసం, నాయకత్వ లక్షణం, క్రమ శిక్షణ అలవడటమే కాకుండా వారిలో గల మానసిక వికాసాన్ని వెలికి తీసి పూలబాటలు వేస్తుందని మొవ్వ శ్రీ మండల కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సబ్బినేని సాంబశివరావు పేర్కొన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండో రోజైన బుధవారంమొవ్వ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ దశలో చిన్న వయస్సు నుంచి కొత్తగా పట్టణం అలవాటు చేసుకోవాలనివిద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. అనంతరంగ్రంథాలయ పాలకురాలు తూములూరి కృష్ణకుమారి ఆధ్వర్యంలో 4 నుంచి7వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు" పుస్తక పఠనం- ఉపయోగాలు" అంశంపై, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు "చదవటం మాకు ఇష్టం- విద్యార్థుల పాత్ర" అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ జిల్లా పరిషత్ హైస్కూల్,హెూలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ఇమ్మానియేల్ మిషన్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు పెన్సిళ్లు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కూచిపూడి దక్షిణ దళితవాడలోని డిఎంఎఫ్ కూచిపూడి ఎలిమెంటరీ పాఠశాలలోవిద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే పలు పరికరాలను పంపిణీ చేశారు. వారికి పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు, షార్నార్స్ తదితరాలతో పాటు బిస్కెట్ ప్యాకెట్లను కూడా అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు కే రామాంజనేయులు ఆధ్వర్యంలో కొనసాగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి వి రవిబాబు, డైరెక్టర్లు పాగోలు రమేష్ బాబు, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ మద్దాల కామేశ్వరరావు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ వి ఎస్ నాగరాజు, టీచర్ పి వరలక్ష్మి పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన ఎంఈఓ సురేష్

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాల్లో భాగంగా పెదపారుపూడి గ్రంథాలయ శాఖలో మండల విద్యాశాఖ అధికారి వి సురేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఖాళీ సమయంలో గ్రంథాలయాలకు వచ్చి బహుగా పుస్తక పఠనం చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా యలమర్రు గ్రంథాలయ శాఖలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రావెళ్ల వరుణకుమార్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా 7,8,9,10 తరగతుల విద్యార్థులకు భక్తి గీతాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి అంబేద్కర్, ఎ వెంకటేశ్వరరావు, డి హేమలత, సిహెచ్ కిరణ్, డి భాస్కరరావు, ఆయా పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

[illegible]

ప్రదేశం: గన్నవరం
తేది:14-11-2023

ఆర్థిక సాధికారత సాధించాలి : ఎంపీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : పార్లమెంట్ పరిధిలో ప్రతి ఒక్కరూ ఆర్థిక సాధికారత సాధించాలని, ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే నా భాద్యత అని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలశౌరి అన్నారు. బుధవారం 8 వ వార్డులో 65 లక్షల ఎన్.పి.టి.సి నిధులతో నిర్మించనున్న మల్లీ పర్పస్ సామాజిక భవన నిర్మాణానికి బాలశౌరి ఎం.ఎల్.ఎ సింహాద్రితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎం.పి మాట్లాడుతూ ఎన్.టి.పి.సి వారి ఆర్థిక సహాయంతో మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో 5 సామాజిక భవనాలు మంజూరు అయితే వాటిలో 3 అవనిగడ్డ నియోజకవర్గంలో రామానగరం, అవనిగడ్డ, కోడూరు లో మొత్తం 3 భవనాలు నిర్మించనున్నట్లు చెప్పారు. రామానగరంలో ఇటీవలె శంఖుస్థాపన చేయగా అవనిగడ్డలో శంఖుస్థాపన చేశామని, త్వరలో కోడూరు భవనంకు శంఖుస్థాపన చేస్తామని చెప్పారు. మత్స్యకారులకు సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా రూ.4 కోట్లతో కృత్తివెన్ను, నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ , మచిలీపట్నం మండలాల్లో వలలు, బోట్లు, జెట్టీలు కట్టించడం వంటి జరుగుతున్నాయని పార్టీ ద్వారా వీరికి జీవన ఉపాధి కల్గించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ ఎంపీ బాలశౌరి సహకారంతో దాలిపర్రు వద్ద ఎత్తిపోతల పథకం నియోజకవర్గంలో 1.95 కోట్లు ఎన్.టి.పి.సి నిధులతో సామాజిక భవనాలు, అవనిగడ్డలో కిడ్నీ డయాలసిస్ సెంటర్, 140 కోట్లు నాబార్డ్ నిధులతో ఎదురుమొండి వారధి మంజూరు చేయించారన్నారు. మిగిలి పోయిన పనులకు త్వరలోనే ప్రారంభిస్తామని సింహాద్రి చెప్పారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ దివంగత ఉపప్రధాన మంత్రి బాబూ జగ్గజీవన్‌రావు విగ్రహాలకు ఎంపీ, ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించిన అనంతరం సామాజిక భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ గొరుముచ్చు ఉమా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీ, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైసీపీ జిల్లా నాయకులు మాదివాడ రాము, బాషా, వైస్ ఎం.పి.పి పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, జిల్లా ఎస్.సి సెల్ నాయకులు నలుకుర్తి రమేష్, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృద్వీరాజ్, రాజనాల మాణిఖ్యాలరావు, గాజుల పోతురాజు, మునిమ్మలతో పాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు 8, 9 వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న విద్యాదీవెన నిధులకు జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలోని వివిధ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు 2022-23 విద్యా సంవత్సరమునకు సంబంధించిన జగనన్న విద్యా దీవెన నిధులు పొందేందుకు విద్యార్థి తన తల్లితో బ్యాంకు నందు ఉమ్మడి ఖాతా (జాయింట్ అకౌంట్) ఓపెన్ చేసే విధంగా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈనెల 28వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన 4వ విడత నిధులను జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ఆయన వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశమై విద్యార్థులు తమ తల్లులతో ఉమ్మడి ఖాతా ఓపెన్ చేయవలసిన విధివిధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన లబ్ధిని పొందేందుకు విద్యార్థులు బ్యాంకు నందు వారి తల్లితో ఉమ్మడి ఖాతాను ఓపెన్ చేసి ఆయా బ్యాంక్ అకౌంట్ వివరాలను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉందని అన్నారు. జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసేందుకు కావలసిన పత్రాలను సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వివరించారు. విద్యార్థి ఆధార్ తో పాటు వారి తల్లి ఆధార్ కార్డు, ఇరువురి 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యార్థి గుర్తింపు కార్డు వంటివి తమతో పాటు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు షేక్ సాహిద్ బాబు, లీడ్ బ్యాంక్ మేనేజర్ జయవర్ధన్, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

సూపర్‌స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతి

విశాలాంధ్ర-గుడివాడ : కౌబాయ్‌గా, జేమ్స్ బాండ్‌గా ప్రజలను అలరించిన నటుడు సూపర్ స్టార్ కృష్ణ అని టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం అభిమాన సంఘాల అధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నాదాన కార్యాక్రమాన్ని టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ టౌన్ ప్రెసిడెంట్ వుకోటి శివాజీ, చిరంజీవి అభిమాన సంఘాల నాయకులు కందుల రవి, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, సాయన రాజేష్, బాలకృష్ణ అభిమాన సంఘ నాయకులు సాయిరాం రాజా, నిమ్మగడ్డ సత్యసాయి, మహేష్‌బాబు అభిమానులు ప్రసన్నకుమార్, కటారి రాంబాబు, దుర్గాప్రసాద్, ఉలవలపూడి సర్పంచ్ పామర్తి కన్నె భాస్కరరావు, తుమ్మలపల్లి సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, నాయకులు అందుగుల యేసుపాదం, సూరగాని సూరిబాబు, సిరిపురం తులసిరాణి, మల్లికా బేగం తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహనుండాలి : డీఎస్పీ శ్రీకాంత్

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక 2టౌన్ పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సును బుధ వారం నిర్వహించారు. 13వ వార్డు లోని సచివాలయ ప్రాంగణంలో టూటౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సదస్సులో డియస్‌పి పి.శ్రీకాంత్ మాట్లాడుతూ బాలివివాహాల వల్ల కలిగే అనర్ధాలను వివరించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన సదస్సులో టూటౌన్ సి.ఐ తులసీదర్, అర్,ఐ నాగబాబు, ఆశ, అంగన్వాడి తదితర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనారోగ్యంలో సీపీఐ నేత వెంకటేశ్వరరావు మృతి

విశాలాంధ్ర-గన్నవరం : కొంత కాలం అనారోగ్యంతో పిన్నమనేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ నాయకులు అంకేం వెంకటేశ్వరరావు (62) మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు, ఒక్క కుమార్తె ఉన్నారు. విశాలాంధ్ర కార్యాలయంపై దాడి జరిగినపుడు ఎదురుండి అంకేం వెంకటేశ్వరరావు పోరాడాడు. ఆయన మృతదేహానికి సీపీఐ నాయకులు కట్టవరపు విజయరావు, పలగాని మధు, వెంగళ్ల శివయ్య, పడమట సరేష్, గండికోట రంగారావు చాంగంటిపాటి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

గ్రంథాలయాలు నవీన దేవాలయాలు : మురళీకృష్ణ

విశాలాంధ్ర-ఘంటశాల: గ్రంథాలయాలు నవీన దేవాలయాలనీ, పుస్తకంతోనే ఎంతో మేదో సంపత్తిని సంపాదించవచ్చునీ కొడాలి హైస్కూల్ హెచ్ఎం జె. మురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండల పరిదిలోని కొడాలి శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను గ్రంధాయల అధికారి యం. సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రారంబించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక గుడి కట్టడం మంచిదే కానీ ఆ గుడి చుట్టూ వెయ్యి మంది బిచ్చగాళ్ళు తయారౌతారనీ, ఆదే డబ్బుతో ఒక గ్రంథాలయాన్ని నిర్మిస్తే లక్షల మంది మేధావులను తయారుచేయటానికి దోహద పడుతుందని అన్నారు. గ్రంథాలయంలో అధికారి యం. శరత్‌కుమార్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు ప్రారంభించారు. ఉపాధ్యాయురాలు సునీత, గ్రామ ప్రముఖులు గొర్రెపాటి గోపాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు - డీవైఈఓ పద్మారాణి

విశాలాంధ్ర-పమిడిముక్కల: విద్యార్థులు, యువకులు గ్రంథాలయాలను ఉపయోగించు కోవాలని తద్వారా ఉన్నత స్థాయి వెళ్ళే అవకాశాలు ఎక్కువని గుడివాడ డివైఇఓ మరియు పమిడిముక్కల ఎమ్యీఓ-1 ఐ.పద్మారాణి అన్నారు .బుధవారం పమిడిముక్కల గ్రంథాలయం లో పుస్తక ప్రదర్శనను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా పద్మారాణి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని పాలకులు విద్యార్థులను, యువకులను సమీకరించి గ్రంథాలయాల వైపు ఆకర్షించేలా పుస్తకాలు అందుబాటులో వుంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్యీఒ 2 ఎస్.శ్రీనివాస్ పమిడిముక్కల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.కేశవ నారాయణ గ్రంథాలయ పాలకులు సాలార్ షరీఫ్ బి.శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.కాగ అగినపర్రు, కపిలేశ్వరపురం, మేడూరు, పెనుమత్స శాఖా గ్రంథాలయాల్లో పుస్తక ఏర్పాటు చేసినట్లు వి.ప్రతాప్(కపిలేశ్వరపురం) బి.లావణ్య(అగినపర్రు) సుబ్రహ్మణ్యం (మేడూరు) సిహేచ్.సుబ్బారావు(పెనుమత్స) లు తెలిపారు.

విద్యార్థులు గ్రంథాలయాలను ఉపగించుకోవాలి : అన్నవరపు రాణి

విశాలాంధ్ర-గన్నవరం : గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంథాలయము గన్నవరం మండలంలో ముస్తాబాద్‌లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్నవరపు ఎల్జిబెత్ రాణి జడ్పిటిసి సభ్యులు గన్నవరం వారు బుక్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించినారు. తదుపరి అన్నవరపు ఎల్జిబెత్ రాణి మెమొంటోను ను బహుకరించి శాలువాతో సన్మానించడ మైనది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు షేక్ ఇమామ్ , పార్వతి మరియు ఉర్దూ స్కూలు హెచ్ఎం ఖాసిం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు డి. గణపతిరావు వేదికను అలంకరించారు. ఈ కార్యక్రమానికి జపి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు యంపీపీఎస్ ఉర్దూ పాఠశాల, ఎలిమెంటరీ పాఠశాల, నవభారత్ హై స్కూల్ మరియు జాహ్నవి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కరువు నివారణ చర్యలేవి..?

సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-ఎ కొండూరు : రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నివారణ చర్యలు చేపట్టే పరిస్థితి లేదని కరువు బారిన పడి రైతులు వ్యవసాయ. కార్మికులు ఆకలితో అల్లాడుతున్నారని వెంటనే కరువు నివారణ చర్యలు చేపట్టి వారిని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భావితారాల భవిష్యత్ కోసం నవంబర్ 20, 21 తేదీలలో విజయవాడలో సీపీఐ రాష్ట్ర సమితి తలపెట్టిన 30 గంటల నిరసన దీక్ష గోడప్రతిని మండల కార్యదర్శి మేకల డేవిడ్‌తో కలిసి చీమల పాడులో విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనటంలో పెట్టిన పెట్టుబడులు తిరిగి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని. పెరిగిన నిత్యావసర సరుకులు కొనలేక వ్యవసాయ కూలీలు చేద్దామంటే పనులు కూడా లేక పస్తులతో సతమత మవుతున్నారని వారిని ఆదుకోవాలని అయన కోరారు. రాష్ట్రంలో 440 మండలాలలో కరువు పరిస్థితులు ఉంటే కేవలం 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకోవటం సరైంది కాదని ఎన్టీఆర్ జిల్లాలో 14 మండలాలు. రెండు మండలాలు కరువు మండలాలు ప్రకటించి రాష్టంలోనే అత్యధిక వెనుకబడిన గిరిజన తెగలు నివసిస్తున్న ఎ కొండూరు మండలాన్ని విస్మరించటం సరైందికాదని శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కరువు నివారణకు కృష్ణా జలాల పునఃపంపిణీపై గేజిట్ నోటిఫికేషన్ రద్దుకోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో విజయవాడలో 30 గంటలు జరిగే నిరసన దీక్షకు పెద్దఎత్తున తరలి రావాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు కొట్టు రమణారావు, జి జోజిబాబు, చల్లా సర్వేశ్వరరావు, ఎస్‌కే నాగుల్‌మీరా, ఎం మోషే, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బంకా ఝాన్సీ రాణి, మేకల హేమలత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమారి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పెయ్యల పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలపై పెరుగుతున్న దాడులు

మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బంకా ఝాన్సీ లక్ష్మి

విశాలాంధ్ర-ఎ కొండూరు : రాష్టంలో రోజురోజుకి స్త్రీలపై దాడులు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు మెతకవైఖరి అవలంభిస్తున్నాయని మహిళలకోసం ఎన్ని చట్టాలు చేసినా వాటిని అమలుచేయటంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించుటం వల్లె దాడులు పెరిగాయని ఆమె రాష్ట్ర ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారు. బుధవారం ఎ కొండూరులో జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మేకలకుమారితో కలిసి ఈ నెల 17, 18, 19 తేదీల్లో నంద్యాల పట్టణంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభల గోడప్రతిని విడుదల చేశారు. ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ సృష్టిలో స్త్రీ సగభాగమని చెప్తూనే కులం, మతం, భాష ప్రాంతాలకు అతీతంగా దాడులు చేస్తూ దారుణంగా చంపుతూ.. నగ్నంగా సభ్యసమాజం తలదించుకునే విదంగా ఊరేగిస్తూ పైచాచిక ఆనందం పొందుతున్నారని, ప్రభుత్వాలు వీటిని చూస్తూ ఉంటున్నాయని, మరిన్ని దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టి మహిళలను కాపాడాలని ఆమె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నంద్యాలలో జరిగే మహాసభలకు పెద్దఎత్తున మహిళలు తరలి రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మేకల హేమలత, పప్పుల వరలక్ష్మి, రామాల లీలాకుమారి పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

సీతారాం ఏచూరికి జి.కోటేశ్వరరావు స్వాగతం

విశాలాంధ్ర-విజయవాడ : ప్రజా రక్షణ భేరిలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన సీపీఎం జాతీయప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. సీపీఎం చేస్తున్న ప్రజా ఉద్యమాలకు సీపీఐ మద్దతు ఉంటుందని చెప్పారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమాలను ఏచూరి అడిగి తెలుసుకున్నారు. ప్రజల అజెండాను తీసుకువచ్చేందుకు ఉమ్మడిగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేతలు అభిప్రాపద్దారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభుయలు తాడి పైడియ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు తూనం వీరయ్య, దోనేపూడి సూరిబాబు, ఎల్.శివకుమార్, కృష్ణా జిల్లా మాజీ కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, 59వ డివిజన్ కార్యదర్శి ఎస్‌కె.సుభానీ, 34వ డివిజన్ కార్యదర్శి కాళ్ల చిన్నప్ప, మాజీ కార్పోరేటర్ తమ్మిన దుర్గ, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకులు గౌస్ మృతి

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ 58వ డివిజన్ సీనియర్ నాయకులు ఎండీ గౌస్(75) బుధవారం గుండె పోటుతో మరణించారు. ఆయ నకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆర్టీసీలో పనిచేసిన ఆయన పదవీ విరమణ పొందిన తరువాత ప్రజాఉద్యమాల్లో పాల్గొన్నారు. గౌస్ మరణవార్త తెలుసుకున్న సీపీఐ నాయకులు గౌస్ నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళు లర్పించిన వారిలో డివిజన్ సహాయ కార్యదర్శి ఎం.గురునాధం, నాయకులు సీహెచ్.గురవయ్య, నాగరాజు, బ్రహ్మాజీ ఉన్నారు.

గాజు పెంకుతో గొంతు కోసుకుని రౌడీషీటర్ మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): గాజు పెంకుతో గొంతు కోసుకుని రౌడీషీటర్ మృతి చెందాడు. ఈ ఘటన విజయవాడ సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏలూరు లాకులకు చెందిన దుర్గారావు(34) కు సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. మద్యం తాగడానికి భార్య డబ్బులు ఇవ్వలేదని మనస్థాపంతో గాజు పెంకుతో గొంతు కోసుకున్నాడు. రక్తస్రావంతో ఉన్న దుర్గారావును ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సత్యనారాయణపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి ముందరే వైద్యం : వెలంపల్లి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): గతంలోఎన్నడూ లేనివిధంగా ఇంటి ముంగిట్లోకి వైద్యం తేవడం జరిగిందని శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని 34, 37, 52, 56 డివిజన్ లు4 సచివాలయల పరిదిలో బుధవారం నాడు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం వైద్యం చేయించుకున్నా ప్రజలకు మందులు పంపిణీ చేసి, వైద్య పరీక్షలు ఏ రకంగా చేస్తున్నారో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఈ రోజు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఆరోగ్యసురక్ష క్యాంపు చాలా విజయవంతంగా సాగుతుందన్నారు. అన్ని చోట్ల ఉదయం నుంచి వందలాది మంది వైద్యం చేయించుకుంటున్నారని తెలిపారు. ప్రతి రోజు 3 వేలమంది వరకు వైద్యం చేయించుకుంటున్నారన్నారు. దేశంలో ఎక్కడ లేని కార్యక్రమాన్ని సీఎం గారు ప్రవేశ పెట్టారన్నారు. ప్రజలందరికీ మంచి వైద్యం అందించేందుకు ఈ క్యాంపులను సద్వినియోగ పరుచుకోవాలను పిలుపునిచ్చారు. సీఎం ఎవరైనా వారికి ప్రోటోకాల్ ఉంటుంది దాని ప్రకారం వెళ్తారు అని ఒకసారి ఆలోచన చెయ్యాలని కోరారు. చంద్రబాబు సీఎం గా ఉన్నప్పుడు అలా వెళ్ళలేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు,లోకేష్,పవన్ కళ్యాణ్ కి దమ్ము ఉంటే పులివెందుల లో పోటీ చెయ్యాలి సవాలు విసిరారు. నియోజకవర్గమే లేని వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఎద్దేవా చేశారు. వీళ్లంతా దేనికి పనికిరాని వ్యక్తులు అని దుయ్యబట్టారు. నాదెండ్ల మనోహర్ కళ్ళు మందగించినట్టు ఉన్నాయన్నారు.ప్రజలు అంత సంతోషంగా ఉన్నారన్నారు. సామాన్యుడు మంచిగా ఉంటున్నారు అది పవన్ కళ్యాణ్ చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. వైకాపా అధ్వర్యంలో ప్రతి పిల్లవాడికి అమ్మవడి ఇస్తున్నామన్నారు.కకుర్తి పడే పద్దతి మా ప్రభుత్వంకి లేదన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బండి పుణ్యశీల, యలకల చలపతిరావు, 52వ డివిజన్ వైకాపా ఇంచార్జీ తంగెళ్ళ రామచంద్రరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

27, 28 తేదీల్లో మహాధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ : రైతు సంఘాల సమన్వయ సమితి,కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక(ఏఐటీయూసీ) పిలుపు మేరకు ఈనెల 27,28 న విజయవాడలో జింఖానా గ్రౌండ్‌లో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఉమర్‌వల్లి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.రామస్వామి జిల్లా,ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్.వి.రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికుల పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరినారు.

తప్పుల్లేని తుది ఓటర్ల జాబితా...

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : తప్పులు లేని తుది ఓటర్ల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. తుది ఓటర్ల జాబితా, గృహ నిర్మాణాలు, జగనన్నకు చెబుదాం, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర అంశాలపై స్థానిక కలెక్టరేట్ నుండి డివిజనల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ బుధవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక్ష సంక్షిప్త సవరణ-2024లో భాగంగా అక్టోబర్ 27వ తేదిన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో నిర్వహించిన ఫస్ట్ లెవల్ చెకింగ్‌లో భాగంగా జిల్లాలోని 1,605 బ్యాలెట్ యూనిట్లు, 1,605 కంట్రోల్ యూనిట్ 1,695 వివిప్యాట్స్ మొత్తంగా 5,700లను రెవెన్యూ, ఎన్నికల సిబ్బంది, ఫస్ట్ లెవల్ చెకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జేసీ డా.సంపత్ కుమార్, డీఆర్‌వో నాగేశ్వరరావు, హౌసింగ్ పీడీ రజినికుమారి పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయ రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు గ్రామంలోని పోలీస్ స్టేషన్ నుంచి తిరుపతమ్మ ఆలయం వరకు ఉన్న రహదారి నిర్మాణానికి జడ్పీ నిధులు నుంచి నుంచి రూ. 25 లక్షల నిధులు మంజూరై నట్లు జడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి తెలి పారు. మంగళవారం జరిగిన జడ్పీ సమావేశంలో రహదారి నిర్మాణానికి నిధులు కావాలని అడిగిన వెంటనే జడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక రూ. 25 లక్షలు మంజూరు చేశారని ఆమె తెలిపారు. నిధులు మంజూరు పట్ల హారికను, పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపుడి గాంధీ, జడ్పీటీసీ సభ్యురాలు నాగమణి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

గుంటను తప్పించబోయి... గాయాల పాలై....!

విశాలాంధ్ర-వీరులపాడు: గుంటను తప్పించపోయి ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇరువురు అదుపుతప్పి కిందపడటంతో స్వల్ప గాయాలపాలయ్యారు. కంచికచర్ల మండలం మొగులూరు గ్రామానికి చెందిన ఇరువురు వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామ చెక్ పోస్ట్ సమీపంలో ద్విచక్ర వాహనం నడుపుతూ క్రిందపడ్డారు. చెక్ పోస్ట్ సమీపంలో తరచూ ఈ మధ్యకాలంలో ప్రమాదాలు జరుగుతుండటం గమనర్హం .

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-గంపలగూడెం : కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంధాలయం గంపలగూడెం నందు విద్యార్థులకు ప్రత్యేక ప్రసారం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా జడ్పీహెచ్ స్కూల్ ఉపాధ్యాయులు శరత్ , మరియు గోదా. వెంకట రామయ్య , లిటిల్ ఏంజెల్స్ స్కూల్ ఉపాధ్యాయులు శ్రీజ , విశ్రాంత ఉపాధ్యాయులు క్రాంతి కుమార్ , నాగేంద్ర, సముద్రాల .మల్లికార్జున్ రావు, నూకల. కృష్ణ , గ్రంథాలయ అధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు .

భావయుక్త పద్యంతోనే ప్రేక్షకుల రసానుభూతి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : పౌరాణిక పద్య నాటకంలో నటుడు పాత్రకు తగిన హావభావాలతోపాటు పద్యం కూడా భావరసభరితంగా ఆలపించగలిగినప్పుడే ప్రేక్షకులు రసానుభూతిని పొందగలరని, పద్య నాటకం తెలుగు వారికే సొంతమైనదని ప్రసిద్ధ రంగస్థల నటులు, కవి, గాయకులు డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ అన్నారు. వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం లో ఏడు రోజులపాటు నిర్వహించే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో రెండవ రోజు బుధవారం ఉదయం తెలుగు పద్య నాటక వైభవంపై జరిగిన అంశంపై ఆయన ప్రసంగించారు. పద్యం, శ్లోకం భాషలోని ఉత్కృష్టతను ప్రేక్షకులకు చేర్చే అవసరం ఎంతో ఉందన్నారు. నటుడు, రచయిత, దర్శకుడు డాక్టర్ పి వి ఎన్ కృష్ణ మాట్లాడుతూ పద్య నాటక వైభవానికి ఒకప్పటి ఆదరణ లేదని, అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నేటి రోజులలో ప్రేక్షకుడి అభిరుచి మేరకు వారిని పద్య నాటక ప్రదర్శనకు రాబట్టుకునే స్థాయికి నటుడు, సంబంధిత పద్య నాటక సంస్థలు ఆ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాల్సిన అవసరం ఎంతో ఉందని, ప్రదర్శించే ప్రదర్శనలలో ఆ విధమైన మార్పు రావాలని అన్నారు. కొత్త పద్య నాటకాలను పాఠ్యాంశాలలో చేర్చి విద్యార్థుల చేత పాఠశాల, కళాశాలలో ప్రదర్శింప చేయాలని కోరారు. హిందీ భాషావేత్త, రచయిత, అనువాదకుడు డాక్టర్ వెన్నా వల్లభరావు మాట్లాడుతూ పండిత పామరులను అలరిస్తున్న దశాబ్దాల కళారూపం పద్య నాటకం అని అన్నారు. చరిత్ర, పురాణేతిహాస ఘట్టాలను శకలాలుగా పామరుజనులకు పరిచయం చేసిన అత్యద్భుత దృశ్య కావ్యం పద్య నాటకమన్నారు. చక్కని గ్రాంథిక భాషను అందించిన కళ పద్య నాటక కళ అని అన్నారు.

బాలికల భద్రత సామాజిక బాధ్యత

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బాలికలందరి సంరక్షణ భద్రత సామాజిక బాధ్యత అని భవానిపురం పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ అనూష అన్నారు.బుధవారం భవానిపురం ఐరన్ యార్డ్‌లో ఉన్న ప్రభుత్వ మైనారిటీ బాలికల వసతి గృహంలో ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సంయుక్త ఫౌండేషన్,పోలీసు శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ అన్ని ప్రభుత్వ శాఖలు స్వచ్ఛంద సంస్థల సమన్వయ సహకారంతో బాలల హక్కుల పరిరక్షణ-అవగాహన చైతన్య వారోత్సవాలలో భాగంగా బాలికలకు సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళా ఎస్ఐ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని అందుకు విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అన్నారు.విద్య మనిషికి తరగని ఆస్తి అని ఆపదలో బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, దిశా యాప్ గురించి,అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.బాలల రక్షణ సంరక్షణ కొరకు గత 25 సంవత్సరాలుగా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించి నిర్వహించిన ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్ అరవ రమేష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరములుగా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ అందరి సహాయ సహకారములతో అన్ని కార్యక్రమాలతో పాటు, విధిగా నవంబర్ 14 నుండి 20 వరకు ప్రతి ఏటా బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలను నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు, అందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.బాల్యవివాహాల వల్ల అనర్ధాలు,బాల్యవివాహ నిరోధక చట్టం గురించి,బాలలపై లైంగిక వేధింపులు నివారణ అనే అంశాలపై బాలికలకు అవగాహన కలిగించారు.బాలలు ఆపదలో ఉన్నట్లు గమనిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100,112, మహిళ హెల్ప్ లైన్ 181 కు తెలిపి సహాయం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోటే.ప్రకాష్ కుమార్,ఎస్ శివకుమారి,కృపా ఫౌండేషన్ అధినేత రవీంద్ర,జి ఎమిలీ కాంతమ్మ,ఎస్‌కె.నజీరా బేగం,సిహెచ్ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అమర్లపూడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ పరామర్శ

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల పట్టణంలో అమర్లపూడి దాసు గుండెపోటుతో మృతి చెందడంతో బుధవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.అనంతరం వారి కుటుంబ సభ్యుల ను, దాసు సోదరులు ఏపీ సీఎం సి ఎస్ ఓ అమర్ల పూడి జోషి, ఏపీ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఎండి అమర్లపూడి శేఖర్, వీరులపాడు జడ్పిటిసి కీర్తి సౌజన్య లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గాజుల అలంకరణలో దుర్గమ్మ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ గాజుల అంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో ప్రతి ఏడాది కార్తీక మాసంలో గాజుల అలంకరణ లో అమ్మవారి దర్శనమిస్తుంటారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా గాజుల అలంకర ణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు.

అమ్మవారిని దర్శించుకున్న సినీ నటి హన్సిక

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మను సినీనటి హన్సిక దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చిన హన్సికను అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వేద పండితుల చేత ఆశీర్వచనం పొందారు. అలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలతో పాటు అమ్మవారి చిత్రపటం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా హన్సిక మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. గాజుల అలంకరణలో అమ్మవారిని దర్శించుకోవటం తన అదృష్టంగా భావిస్తున్నారన్నారు. మై నేమ్ ఇస్ శృతి మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విజయవాడ వచ్చానని, నవంబర్ 17వతేదీన ప్రపంచ వ్యాప్తంగా చిత్రం విడుదలవుతుందన్నారు.

రూ.6.35 సీసీరోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర- జగ్గయ్యపేట : పురపాలక సంఘ పరిధిలోని 10వ వార్డు రైతు బజార్ పక్కనే ఉన్న ద్వారకా బజార్ కాంప్లెక్స్ నుంచి గాలి మిషన్ రోడ్డు వరకు నూతనంగా రూ.6.35 లక్షలతో నిర్మించిన సిమెంట్‌రోడ్డును బుధవారం అ వార్డు కౌన్సిలర్ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత వాసులు ముఖ్యంగా మహిళలు ఎన్నో దశాబ్దాలుగా తమ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ వచ్చిన నిర్మాణం జరగలేదని కౌన్సిలర్ గా రామలక్ష్మి ఎన్నికైన తర్వాతే రోడ్డుకు మోక్షం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామలక్ష్మి మాట్లాడుతూ మునిసిపల్ ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి విజయవాడ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం, శ్రీరాం చినబాబుల దృష్టికి ఆ వీధి వాసులు తీసుకెళ్లారని,శ ఆ సమయంలో ఎన్నికలవగానే తొలి ప్రాధాన్యంగా ఈ రోడ్డు నిర్మాణం చేయిస్తామని ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తాను రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించడం జరిగిందని చెప్పారు. ఆ రోడ్డులో ఉన్న ఒక వృక్షం రోడ్డు నిర్మాణానికి అడ్డంకి కాగా, చొరవ తీసుకొని వృక్షాన్ని ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం సాఫీగా జరిగేలా కృషి చేశానని చెప్పారు.

జగనన్న ప్రగతి పథం ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ఈ నెల 18వ తేదీన రాష్ట్ర ఐటి విభాగం ఆధ్వర్యంలో విజయవాడలో జరగబోయే జగనన్న ప్రగతి పదం ర్యాలీని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు ఉదయభాను కోరారు. బుధవారం ప్రభుత్వవిప్ ఉదయభాను కార్యాలయంలో రాష్ట్ర ఐటి విభాగం ఆధ్వర్యంలో జగనన్న ప్రగతి పథం ర్యాలీకి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడు తూ గత చంద్రబాబు పాలనలో జరగని సంక్షేమాన్ని అభివృద్ధిని నేడు జగనన్న పాలనలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధిని వివరించడమే లక్ష్యంగా జగనన్న ప్రగతి పథం ర్యాలీ ఉంటుందని అన్నారు.

రూ.20 లక్షలతో సీసీరోడ్డు : సర్పంచ్ జ్యోతి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, టీటీడీ పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో దాదాపు రూ.20 లక్షలతో సీసీ రోడ్లు నిద్దులు మంజూరు చేయడంతో సర్పంచ్ బి.జ్యోతి బ్రాహ్మం త్వరత్వరగా పనులు పూజ చేసి కొబ్బరికాయ కోటి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బి.జ్యోతి బ్రాహ్మం. మాట్లాడుతూ గత ప్రభుత్వనికి ఈ ప్రభుత్వనికి అసలు పొంతన లేదు గ్రామాలని అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నాయి,ప్రతి క్షణం ప్రజలు కోసం ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తి జగనన్న,భా నన్న అని ప్రజలకు కూడా నాయకుడు ఎవరు సేవకుడు ఎవరు అని తెలుసుఅన్నారు. ఈ కార్యక్రమంలో ,సోసైటీ చైర్మన్ పిడికిటి కోటేశ్వరరావు ,గ్రామవైసిపి పార్టీ అధ్యక్షులు గంగూరి ప్రసాద్,ఉప సర్పంచ్ పిడికిటి వాణి ,గ్రామ నాయకులు కొత్తపల్లి పెంటయ్య ,పాలద్ది వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కంచికచర్ల: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 2 వ రోజు పుస్తక ప్రదర్శన కంచికచర్ల తహశీల్దార్ పి.శంకర్ బాబు పుస్తక ప్రదర్శన ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి గ్రంథాలయం గురించి ప్రసంగించారు. హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు బొడ్డపాటి దాసు మాదక ద్రవ్యాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు,రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు, డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వర రావు,బి.డి.సి నిర్వాహకులు ఏ.పెరయ్య, యు.శ్రీనివాసరావు ,బి.బాలకోటయ్య పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై అవగాహన

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండలంలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లపై పెనుగంచి ప్రోలు ఎంపీడీఓ కార్యాలయంలో వరి ధన్యం కొనుగోలు పై ట్రైనింగ్ క్లాసు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై ట్రైనర్ రాజు తహసీల్దార్ కె లక్ష్మి కల్యాణి ఏ ఓ సుబ్బారెడ్డి ఆర్ ఐ. డి జనార్దన రావు పాల్గొన్నారు. ఈ ట్రైనింగ్ క్లాసుకు ఆర్ బి కె టెక్నికల్ అసిస్టెంట్ లు వి ఆర్ ఓ లు గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ లు సొసైటీ సెక్రటరీ లకు ధాన్యము కొనుగోలు పై ట్రైనింగ్ క్లాసుకు హాజరయ్యారు.

Court Notice

In the court of the Principal Senior civil judge at Vijayawada
S.O.P No: 41/2023

Between:-
Kamalabhai Rathi
W/o late Satyanarayana,
D.No.11-42-30,RamGopal street, Vijayawada-1...... petitioner
And
Nill..Respondents

పై నెంబరు నందలి పిటీషనరు భర్త అయిన రాఠీ సత్యనారాయణ గారు ది. 09.3.1997 వ తేదిన చనిపోయినారు. చనిపోయిన సత్యనారాయణ గారి పేరున వున్న ఈ దిగువ షెడ్యూలు లో షేర్లు పై పిటీషనరు కు ది. 04.1.1997 వ తేదిన వీలునామా ద్వారా సంక్రమించినందున సదరు షేర్లు పిటీషనర్ కు చెందుటకు గాను పై పిటీషన్ సక్సేషన్ సర్టిఫికేటు కొరకు దాఖలు చేయగా ది 22-11-2023న ఉదయం గం॥10-30 నిమిషములకు పై కోర్టు లో ఎవరికైన కు అభ్యంతరాలు ఉన్న యెడల ఎదుట స్వయముగా గాని, వారి న్యాయవాది గారి ద్వారా గాని, హాజరై అభ్యంతరములు తెలియజేయ గలరు లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

Schedule filed on behhalf of the Petitioner

S.No.	Date of Purchas	Folio no	Shares/ Debentures Certificates No	Nos of Shares / Debentures
1	20/12/1988	GR S- 15908	817313	Shares 18
2	31/01/1990	GR S -15908	32379	Debentures 14
3	31/01/1990	GR S -15908	1423379	Debentures 14 Shares 14
4	12/12/1979	GR S- 15908	(Gwalior) 422210	Shares 25
5	22/02/1989	GR S -15908	1177615	Debentures 13 Shares 13

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది: 22/11/2023

ఇట్లు
పెళ్ళా రవి , అడ్వకేట్,
సామారంగ చౌక్ , విజయవాడ-1
సెల్ ఫోన్ : 9848110109

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.ఎస్.నెం.64/2022

బిట్వీన్
బత్తుల వెంకటేశ్వర్లు - వాది
వర్సెస్
యరబోతుల నాగ శ్రీనివాసరెడ్డి - ప్రతివాది

టు
యరబోతుల నాగ శ్రీనివాసరెడ్డి, తండ్రి వెంకటేశ్వరరెడ్డి, నివాసం : బొమ్మరాజుపల్లి గ్రామం మరియు పోస్టు, ఈపూరు మండలం, గుంటూరుజిల్లా. ప్రస్తుత నివాసం : డోర్ నెం. 76-18-220, ఫ్లాట్ నెం.220, ఐరన్ యార్డు, భవానీపురం, విజయవాడ పట్టణం, కృష్ణాజిల్లా-520012.

పై నంబరు దావాలోని ప్రతివాది అయిన మీకు పలుమార్లు శ్రీ కోర్టువారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టుద్వారాను సమన్లు పంపియున్నప్పటికి మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగానే తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తాపత్రిక ద్వారా మీకు సమన్లను పంపించమని పై నంబరు దావాను ది. 29-11-2023నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30ని.లకు మీరు స్వయముగాగాని లేదా మీ తరఫు న్యాయవాది ద్వారాగాని పైకోర్టువారి ఎదుట హాజరై పై నంబరు దావానందు మీకుగల అభ్యంతరములను గాని, ఆక్షేపణలనుగాని వ్రాత పూర్వకముగా తెలుపుకొనగలరు. లేనియెడల పై నంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము మీకు తెలియచేయటమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 29-11-2023

ఎ. అజయ్‌బాబు, న్యాయవాది మరియు నోటరీ
ఎమ్. సామ్రాజ్యం, ఎ.ఎస్.దీక్షా చౌదరి,
న్యాయవాదులు, ఎల్.ఐ.సి. ఆఫీసు రోడ్డు,
కొత్తపేట, వినుకొండ - 522647.
సెల్ : 9440863275

దస్తావేజు పోయినది

నా క్లయింటు ఎన్.టి.ఆర్. జిల్లా, కొండపల్లి మున్సిపాలిటి, ఇబ్రహీంపట్నం డోర్ నెం.ఎఇ-2,ఏ-కాలని, వి.టి.పి.ఎస్, గ్రామకాపురస్తుడు (లేటు) పట్నూరి విశ్వనాధం గారి కుమారుడు, పట్నూరి సంతోష్ గారి సంజాయిషితో ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ పేర్కొన్న షెడ్యూలాస్థి నా క్లయింటు నాన్నగారు అనగా పట్నూరి విశ్వనాధంగారు ది. 23.05.2007 ఇబ్రహీంపట్నం వాస్తవ్యులు యార్లగడ్డ విష్ణు దుర్గాప్రసాదరావుగారు, పరచ అన్నపూర్ణమ్మగార్లు నుండి కొనుగోలు చేసిన ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3247/2007 నమోదు కాబడి తద్వారా పూర్తి హక్కు భుక్తములతో వున్న స్థిరాస్తి ది.06.07.2023 సదరు పట్నూరి విశ్వనాధంగారు అనారోగ్యంతో మరణించినారు. నా క్లయింటు ది. 09.11.2023 కొండపల్లి నుండి ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు ఆఫీసుకు ఉదయం 10.00లకు వచ్చుచుండగా మధ్య దారిలో సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ సేల్ డీడ్ నెం.3247/2007 డాక్యుమెంటు కనిపించకుండా పోయినది నా క్లయింటు ఎంత వెతికిననూ కనబడకుండా పోయినది. అందువలన ఎవరికైనా సదరు ఒరిజినల్ సేల్ డీడ్ దస్తావేజు దొరికిననూ నాకుగాని, మా క్లయింటుకు గాని అందజేయగలరు. ఆ సేల్ డీడ్ ని అడ్డుపెట్టుకుని చట్టరీత్యా క్రయ విక్రయాలు చెల్లనేరవు. నా క్లయింటు తీసుకునే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు కూడా బాధ్యులగుదురు.

షెడ్యూలు:- ఎన్.టి.ఆర్.జిల్లా, ఇబ్రహీంపట్నం గ్రామ మరియు మండల సబ్రిజిస్ట్రారు ఇలాఖా ఆర్.ఎస్.నెం.225/2ఎ, యు. 0-10ట్లు దాఖలాకు హద్దులు: తూర్పు: బోగవల్లి మధుసూధనరావుగారు క్రయము పొందిన స్థలము. దక్షిణం: లింకు 28లు వెడల్పుగల రోడ్డు. పడమర: నగాల మర్యావాస్ గారి స్థలము. ఉత్తరం: చలసాని వెంకటేశ్వరరావుగారు ఇతరులకు విక్రయించిన స్థలము.

ధరణికోట శ్రీనివాసరావు
ధరణికోట విజయలక్ష్మి
అడ్వకేట్స్, హౌస్ నెం. 12-81, ఫెర్రీరోడ్డు,
ఇబ్రహీంపట్నం, ఎన్.టి.ఆర్.జిల్లా,
సెల్ నెం. 9440373237.

నగరంలో నేడు మై నేమ్ ఇస్ శృతి చిత్ర బృందం సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : నగరంలో నేడు మై నేమ్ ఇస్ శృతి చిత్ర బృందం సందడి చేసింది. మై నేమ్ ఇస్ శృతి చిత్రం ఒక లేడీ ఓరియంటెడ్ చిత్రమని, ఈ చిత్రంఈ చిత్రం ఈ నెల17వ తారీకున విడుదల కానున్నట్లు ఆ చిత్ర కథానాయకురాలు ప్రముఖ నటి హన్సిక తెలిపారు.సొసైటీలో ఆడవాళ్లకు జరుగుతున్న కొన్ని అంశాలపై ఈ చిత్రం ఉండబోతుందనీ....అందరూ థియేటర్లలో ఈ చిత్రాన్ని తప్పక చూడాలనీ ఆమె కోరారు.మై నేమ్ ఇస్ శృతి చిత్ర ప్రమోషన్ లో భాగంగా చిత్ర యూనిట్ బందరు రోడ్డు లోనీ ఓ ప్రముఖ హెూటల్ లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ చిత్ర హీరోయిన్, ప్రముఖ కథానాయకురాలు హన్సిక మీడియాతో మాట్లాడుతూ......మై నేమ్ ఇస్ శ్రుతి చిత్రం ఈ నెల17వ తారీకు రిలీజ్ అవ్వబోతుందనీ చెప్పారు.విజయవాడ నాకు ఎంతో అదృష్టాన్ని తెచ్చిపెట్టే నగరమని చెప్పారు.శృతి క్యారెక్టర్ చేయడం తనకు మంచి పేరును తీసుకొస్తుందని భావిస్తున్నాననీ అన్నారు.దర్శకుడు శ్రీనివాస్ ఈ చిత్రం కొరకు చాలా కష్టపడ్డారనీ అన్నారు.పర్ఫెక్షన్ కోసం తనతో 27 టేకులు చేయించారనీ చెప్పారు.ఇది ఒక లేడీ ఓరియంటెడ్ చిత్రమని పేర్కొన్నారు.కథ తనకు ఎంతో నచ్చడంతో స్టోరీ వినగానే ఓకే చేశాననీ చెప్పారు.సొసైటీలో ఆడవాళ్లకు జరుగుతున్న కొన్ని అంశాలపై ఈ చిత్రం ఉండబోతుందన్నారు.అందరూ థియేటర్లలో ఈ చిత్రాన్ని తప్పక చూడాలనీ కోరారు. తదనంతరం దర్శకుడు శ్రీనివాస్ ఓంకార్ మాట్లాడుతూ.....ఇది తన మొదటి డిబ్యుచిత్రమని, కథకు తగ్గట్టే హీరోయిన్ హన్సిక నటన అదరగొట్టారనీ అన్నారు. తన నిజ జీవితంలో చూసిన ఒక కథ ఆధారంగానే ఈ చిత్రం రూపొందించాననీ చెప్పారు.అందరికీ ఈ చిత్రం నచ్చుతుందని భావిస్తున్నాననీ అన్నారు.హన్సిక ఒక విలక్షణమైన నటి, ఆమె నటన ఈ చిత్రానికి వెన్నుముక్క అని కొనియాడారు. తమిళ్లో కూడా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామనీ చెప్పారు. విలేకరుల సమావేశం లో చిత్ర నిర్మాత రమ్య ప్రభాకర్ పాల్గొన్నారు.

కామినేని ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ గీతా బాయ్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి గీతాబాయి తనిఖీ బృందం తాడిగడప లోని కామినేని హాస్పటల్ ను సందర్శించి అక్కడ ఏ ఆర్ టీ చట్టం ద్వారా సహాయ పునరుత్పత్తి సాంకేతిక కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు కావలసిన సదుపాయాలను, ఏర్పాట్లను పరిశీలించారు. చట్టం ప్రకారము ప్రతి వైద్యశాల తప్పనిసరిగా నమోదు చేసు కొనవలన్నారు. ఈ అసిస్టెంట్ రీ ప్రొడక్టివ్ టెక్నాలజీ ద్వారా ప్రజలలో ఉన్న వంధ్యత్వం పరిష్కరిష్కరించడానికి ప్రధానంగా ఉపయోగించటం జరుగుతుందన్నారు. ఈ ఆర్ టి ద్వారా సంతాన ఉత్పత్తి చికిత్స చేయటానికి కావలసిన మానవ వనరులు ,యంత్ర సామాగ్రి , సాంకేతకపరమైన పరికరాలు మొదలైన వాటిని పరిశీలించడం జరిగినది. అదేవిధంగా ఆసుపత్రిలో రోగులకు అందించే వైద్య సేవలను, వాటి ధరల పట్టికలను పరిశీలించారు. తదుపరి ఆసుపత్రి యాజమాన్యానికి నిర్వహించవలసిన రికార్డులను చికిత్స విధానములను గురించి తగిన సలహాలను , సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాధ గైనకాలజిస్ట్ , డాక్టర్ వినీల్ రేడియాలజిస్ట్, డాక్టర్ కళ్యాణి పేతాలజిస్ట్ డాక్టర్ శ్రావణి సోషియాలజిస్ట్, శ పి. మస్తానమ్మ మొనిటరింగ , బి. రాజేంద్ర కుమార్ హెల్త్ ఎడ్యుకేటర్ మరియు యాజమాన్యం పాల్గొన్నారు .

కష్టార్జితంలో కొంత భాగం సామాజిక సేవకు ఉపయోగించాలి

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : తమ కష్టార్జితంలో కొంత భాగమును సామజిక సేవకు ఉపయోగించటమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశం అని రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ విభాగం చైర్మన్ కిరాట్ సింగ్ పేర్కొన్నారు.. రౌండ్ టేబుల్ ఇండియా , లేడీస్ సర్కిల్ మరియు అమృత హస్తం సంయుక్త ఆధ్వర్యంలో మీసాల రాజా రావు వంతెన దగ్గర పెజ్జోనిపేటలో ఆర్టిఐ వీక్ బి అనే కార్యక్రమం లో భాగంగా అన్నదాన కార్యక్రమమును నిర్వహించారు. సంస్థ ఏరియా సెక్రటరీ కౌశిక్ యక్కల, కార్యదర్శి శ్రీకర్, లేడీస్ సర్కిల్ ఏరియా చైర్పర్సన్ శాంతి, డాక్టర్ శ్రీ హర్ష, డాక్టర్ ప్రఫుల్, రాఘవ, జాస్మిన్, మరియు డాక్టర్ ఆదిత్య ఈ కార్యక్రమములో పాల్గొని అన్న వితరణ కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంధ సంస్థ అమృత హస్తం ఆధ్వర్యంలో నేడు సుమారు 600 మంది పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రౌండ్ టేబుల్ ఇండియా మరియు లేడీస్ సర్కిల్ ఇండియా వారు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్నారని చెప్పారు. రౌండ్ టేబుల్ లేడీస్ సర్కిల్ విజయవాడ యందు 20 మంది సభ్యులు ఉన్నారని, అందరు 40 సంవత్సరముల లోపు వయసు ఉన్న యువత అని ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారని చెప్పారు. అంతేకాకుండా ఈ సంస్థ ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాలలోనీ విద్యార్థులకు , పాఠశాలలో కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్య ద్వారా వికాసం అనే నినాదం తో ముందుకి సాగుతున్నట్లు వివరించారు.

19న బాలల నేత్ర సంరక్షణా వాక్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: బాలల నేత్ర సంరక్షణా వారోత్సవాలు (నవంబర్ 13 నుంచి 19 వరకు) నిర్వహణలో భాగంగా స్థానిక కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, తాడిగడప, విజయవాడ వద్ద నున్న ఎల్ వి.ప్రసాద్ నేత్ర వైద్యశాల వారు నేత్ర వక్రీభావన లోపాలు పైన అవగాహన కలిగించు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే 19 వ తేది ఉదయం 7.00 గంటలకు తాడిగడప, కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం వద్ద నుండి బాలల నేత్ర సంరక్షణా వాక్ నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎల్విపిఐ విజయవాడ కన్సల్టెంట్ డాక్టర్ కృష్ణప్రియ మాట్లాడుతూ తల్లితండ్రులలో ఒకరికి లేదా ఇద్దరికీ హ్రస్వ దృష్టి వంటివి ఉంటే అవి పిల్లలలో వక్రీభవన లోపాలు పెరుగుదలకు కీలకమవుతాయన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తేనే జీవితంలో స్థిరపడతారు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : విద్యార్థులు ఎప్పుడైతే క్రీడలు, ఆటలతో పాటు చదువులో రాణిస్తారో అప్పుడే జీవితంలో స్థిరపడతారని ఇటీవల చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో మూడు బంగారు పతకాలు సాధించిన ఇంటర్నేషనల్ ఆర్చర్, అర్జున అవార్డు గ్రహీత, ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ వెన్నం జ్యోతి సురేఖ అన్నారు. విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నప్పటికీ చదువును నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ కలెక్టర్ జ్యోతి సురేఖ పాల్గొన్నారు. ఇటీవల బ్యాంకాక్లో జరిగిన ఆర్చరీ ఆసియా ఛాంపియన్షిప్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆమె టీమ్ ఈవెంట్లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ విద్య చాలా ముఖ్యమైనదని, అదనంగా, ప్రతి విద్యార్థి కనీసం ఏదైనా క్రీడ లేదా ఆటలో పాల్గొనాలని ఆమె సూచించారు. ఇటీవల ముగిసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల రెజ్లింగ్ ఛాంపియన్షిప్లో బంగారు పతకాలు సాధించిన కార్తీక, శరణ్యలకు బంగారు పతకాలు అందజేశారు. అలాగే, అండర్ - 19 రెజ్లింగ్ ఓవరాల్ చాంపియన్షిప్ సాధించిన బాలికల జట్టుకు ఆమె ట్రోఫీని అందజేశారు. అనంతరం నున్న జెడ్పీ హైస్కూల్ హెడ్ మాస్టర్ వజ్రాల భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధి నరెడ్ల సత్యనారాయణరెడ్డి జ్యోతి సురేఖ, ఆమె తండ్రి వీ సురేంద్రలను ఘనంగా సన్మానించారు. దీనికి ముందు యోగా శిక్షకులు పిరమిడ్ యోగా ఆసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్ శ్రీనివాస్ రెడ్డి, హైస్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ ఎస్ రవిప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ పి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పరవశింప చేసిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం గాంధీనగరం ప్రెస్ క్లబ్ లో జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను పరవశింప చేస్తూ ఉల్లాసభరితంగా సాగింది. గాయనీ గాయకులుగా స్వాతి, శ్రీ దుర్గానాగమణి, వి కామేశ్వరి, షబనా, శ్రావణి, సుధారాణి, డేవిడ్ రాజు, కోట వెంకటేశ్వరరెడ్డి, శ్యాంప్రసాద్, అయ్యప్పన్, వెంకట్, సాయిబాబా, సాంబశివరావు తదితరులు పలు చిత్రాలలోని పాటలను రస రమ్యంగా పాడి వినిపించారు. గోళ్ళ నారాయణరావు, చింతకాయల చిట్టిబాబు, కోట వెంకటేశ్వరరెడ్డి, ఎ బి ఆనంద్ తదితరులు ప్రముఖ చలనచిత్ర నటుడు చంద్రమోహన్ కు శ్రద్ధాంజలి ఘటించి నటుడిగా, హాస్యనటుడిగా, నాయకునిగా, సహజనటునిగా ప్రేక్షకుల మదిలో గుర్తుండిపోయే గొప్ప పాత్రలు సమర్థనీయంగా పోషించారని అన్నారు. ప్రారంభంలో ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమసమాజ భావన అనే అంశాలపై చర్చ జరిగింది.

'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి'తో అదనపు ఆదాయం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దక్షిణ మధ్య రైల్వేలో 109 స్టేషన్లలో 120 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్స్ ద్వారా స్థానిక ఉత్పత్తుల ప్రచారం. తెలంగాణలోని 41 స్టాళ్ల ద్వారా 1435, ఆంధ్రప్రదేశ్లోని 56 స్టాళ్ల ద్వారా 1960, మహారాష్ట్రలోని 20 స్టాల్స్ నుండి 700, కర్ణాటకలోని 03 స్టాల్స్ నుండి 105 మంది 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్స్ ద్వారా దాదాపు 4200 మంది ప్రత్యక్ష లబ్ధిదారులు వ్యాపార అవకాశాలను పొందారు.భారతీయ రైల్వే మంత్రిత్వశాఖ సమాజంలోని అల్ప ఆదాయ వర్గాలకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించడానికి స్థానిక/స్వదేశీ ఉత్పత్తులకు మార్కెట్ను అందించడం మరియు వాటిని ప్రోత్సహించడానికి నూతన చొరవతో 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి'అనే పథకాన్ని ప్రారంభించింది. 2022-23 యూనియన్ బడ్జెట్లో ఈ పథకాన్ని ప్రకటించినప్పటి నుండి ప్రజాదరణ పొందింది.ఎస్సీ రైల్వే అంతటా మొదట ఆరు రైల్వే స్టేషన్లలో ప్రారంభించారు.స్థానిక ప్రజల నుండి అపారమైన స్పందన రావడంతో ప్రస్తుతం 109 రైల్వే స్టేషన్లలో 120 స్టాళ్లతో 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్స్ నిర్వహిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్లో, విజయవాడ, తిరుపతి,కర్నూలు,గుంటూరు,అనంతపురం నెల్లూరు మొదలైన 53 రైల్వే స్టేషన్లలో ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి 56 స్టాల్స్ ఏర్పాటు ద్వారా స్థానిక చేతివృత్తుల వారి జీవనోపాధి, సంక్షేమానికి పెద్ద ప్రోత్సాహం లభిస్తుంది.ఈ స్టాల్స్లో కొన్ని ఉత్పత్తులలో జనపనార ఉత్పత్తులు,కలంకారి ఉత్పత్తులు, ఏటికొప్పాక బొమ్మలు,చెక్క తో తయారు చేసిన వస్తువులు,మిల్లెట్ ఆధారిత మొదలైన ఉత్పత్తులు లభ్యమౌతున్నాయి.భారతీయ రైల్వేలు ఈ పథకం కింద స్వదేశీ/స్థానిక ఉత్పత్తులను ప్రదర్శించడం, విక్రయించడం,అధిక దృశ్యమానతను అందించడం కోసం ఎన్.ఐ.డి./అహ్మదాబాద్ రూపొందించిన డిజైన్ ప్రకారం స్టేషన్లలో విలక్షణమైన రూపం,అనుభూతి, లోగోతో ప్రత్యేకంగా రూపొందించిన విక్రయ కేంద్రాలను అందిస్తోంది.స్టేషన్లలో లాట్ల డ్రా ద్వారా రొటేషన్ ప్రాతిపదికన పథకం యొక్క లక్ష్యాలను చేరుకునే టెండరింగ్ ప్రక్రియ ద్వారా దరఖాస్తుదారులందరికీ కేటాయింపు జరుగుతుంది.ఓ.ఎస్.ఓ.పి పాలసీలో ఈ పథకం యొక్క ప్రయోజనం తప్పనిసరిగా లక్ష్య సమూహాలకు అంటే పిరమిడ్ దిగువన ఉన్నవారికి కూడా చేరుకోవాలి,దరఖాస్తుదారులందరికీ అవకాశం కల్పించాడానికి నిర్దేశించబడినది.ఈ లక్ష్యాన్ని సాధించడానికి, వార్తాపత్రికలలో ప్రకటనలు, సామాజిక మాధ్యమాలు, పబ్లిక్ ప్రకటనలు, పత్రికా ప్రకటనలు, చేతివృత్తుల వారి వ్యక్తిగత సందర్శనలు మొదలైనవాటితో సహా వివిధ ప్రజలకు చేరుకునే చర్యలను రైల్వే అధికారులు చేపట్టారు.ఉత్పత్తుల వర్గం మరియు స్థానిక కళాకారులు, చేనేత కార్మికులు, హస్తకళాకారులు, తెగలు ద్వారా తయారు చేసిన కళాఖండాలు, హస్తకళలు, వస్త్రాలు మరియు చేనేత వస్త్రాలు, బొమ్మలు, తోలు ఉత్పత్తులు, సాంప్రదాయ ఉపకరణాలు / సాధనాలు, వస్త్రాలు, రత్నాలు మరియు ఆభరణాల మొదలైన ఉత్పత్తుల వర్గీకరణ స్థానికంగా ఉంటుంది/ ఆ ప్రదేశానికి చెందినవిగా ఉంటాయి.ఈ ఉత్పత్తులలో ప్రాసెస్ చేయబడిన, సెమీప్రాసెస్డ్,దేశీయంగా తయారు చేయబడిన/ప్రాంతంలో పండించబడిన ఇతర ఆహార ఉత్పత్తులు మొదలైనవి లభ్యమవుతాయి.ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ స్థానిక నైపుణ్యం,హస్తకళలో నిమగ్నమైన స్థానిక యువతకు రైల్వే అందించిన ఈ అవకాశాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారుస్థానిక కళలు మరియు సంస్కృతిని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ఇది ఒక ప్రత్యేకమైన అవకాశం తద్వారా ప్రయాణీకులకు చుట్టుపక్కల ప్రదేశాలకు సేవలను అందించే అవకాశాన్ని కలుగజేస్తుందన్నారు.

బీసీల మోసం చేసిన వైసీపీ సర్కార్

విశాలాంధ్ర- విజయవాడ(చిట్టినగర్): బీసీల మోసం చేసిన వైసీపీ సర్కార్ అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ విప్ బుద్దా వెంకన్న అన్నారు. టిడిపి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం బుద్ధ వెంకన్న ఆఫీసు విలేకరుల సమావేశం లో బుద్ధా వెంకన్న మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలు గా బీసీలను మోసంచేసి, ఇప్పుడు మరలా బీసీ బస్ యాత్ర చెప్పట్టి, యాత్ర కి జనాలు లేక వాయిదా వేసుకున్నారని ఏద్దేవా చేశారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు నిలదీస్తుంటే పోలీసులని అడ్డుపెట్టుకొని బస్ యాత్రలు మీకు అవసరమా అని ప్రశ్నించారు. 33 మంది బీసీలను కర్కశంగా హత్యలు చేస్తూ ఉంటే బీసీ మంత్రులు ఏం చేస్తున్నారని అన్నారు. బిటెక్ రవిని చంపాలని ప్రయత్నం మానుకోవాలన్నారు. సీఎం జగన్ కి భయం పట్టుకుంది... పులివెందుల లో ఓటమి తప్పదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 52 వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, సాదరబోయిన ఏడుకొండలు, కామా దేవరాజ్, గుర్రంకొండ, నాగోతి రామారావు, ఈగల సాంబ, చీపుల్ల వెంకటేశ్వరరావు, బేవర జోగేశ్వరరావు, దీట్టి ప్రభుదాస్, పోతినేడీ లోకేష్, ఆదిత్య కిరణ్, అమరా మురళి, అల్లాడ మురళి, పట్నాల రమణ, గుండు సుధాకర్, బొకం సత్తిబాబు, మాచర్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

మల్లెపు విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): స్థానిక 44వ డివిజన్ లేబర్ కాలనీ లో గల జీఎన్ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థులకు 100 స్టీల్ ప్లేట్లను జనసేన పార్టీ 44వ డివిజన్ అధ్యక్షురాలు, కృష్ణ పెన్నా మహిళ కమిటీ సమన్వయకర్త మల్లెపు విజయలక్ష్మి సురేష్ లు జనసేన పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్, నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ చేతుల మీదుగా బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ తరఫున సామాజిక సేవ దృక్పథంతో విజయలక్ష్మి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. మల్లెపు విజయలక్ష్మి మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ సారధ్యంలో పోతిన మహేష్ నాయకత్వంలో తాము ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశం కృషి చేస్తున్నట్లు చెప్పారు. 44వ డివిజన్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన స్థానిక నాయకులు నాని, శనివారపు శివ, వడ్డే, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

బాలల సేవలో ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఉద్యోగులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): దేశ ఉజ్వల భవిష్యత్ నేటి తరం బాలలపై ఉందని, వారు చైతన్యవంతులుగా పెరిగేవిదంగా తమంతు కృషిచేయాలని ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ముఖ్యసలహాదారు, విశ్రాంత జనరల్ మేనేజర్ జి ఎస్ వి కృష్ణారావు అన్నారు. బుదవారం ఉదయం భోగరాజు పట్టాభి సీతారామయ్య చే ప్రారంభించిన లిఆంధ్రాబ్యాంక్ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా బావాజీపేట లోని అంగన్వాడీ కేంద్రంలోని బాలలకు కుర్చీల బహుకరించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద బాలలను ఆదుకుని విద్యాబుద్ధులు నేర్పించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దాలని అన్నారు. అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి వి జగన్ మోహన్రావు మాట్లాడుతూ సంవత్సర కాలంగా నేత్ర శస్త్ర చికిత్సలు, కృత్రిమ అవయవాలు పంపిణీ పలు సేవా కార్యక్రమాలు చేసామన్నారు. కార్యక్రమంలో ఎ జి ఎస్ పాలేటి నారాయణ రావు, సభ్యులు ఎం వి ఎస్ శర్మ, ఎ వి రమణ, బి ఎ రాజు, సభ్యులు ఎల్ వి ఎస్ కామేశ్వర రావు, కె శివ ప్రసాద్, ఎం ఆర్ శేషగిరిరావు, బ్రహ్మదేశం వసంత కుమార్, గుర్రం ఏడుకొండలు, కొండాయగుంట రాము, అంగన్ వాడి సిబ్బంది, బాలలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): విజయవాడ భవానీపురంలోని బెజవాడ రాజారావు హైస్కూల్ విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. బుధవారం స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు ఎత్తు, బరువు, రక్తహీనత, అలర్జీ, వ్యాధులకు రక్తనమూలాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. శ్రీభవానీ హాస్పటల్ అధినేత పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కే.అనిరుథ్ విద్యార్థులను పరీక్షించి అవసరమైన వారికి చికిత్స చేసి మందులను పంపిణీ చేశారు.అనంతరం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యమంలో స్కూల్ వ్యవస్థాపకులు బెజవాడ రాజారావు, కార్యదర్శి శ్యామ్ ప్రకాష్, ప్రిన్సిపాల్ కే.ఎల్. ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ సీఓపిడి దినోత్సవం సందర్భంగా మెరుగైన అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): భారతదేశం జాతీయ ఆరోగ్య విధానంలో, 2025 నాటికి దీర్ఘకాలిక శ్వాసకోశ, సహజంగా సంక్రమించని వ్యాధుల వల్ల కలిగే మరణాలను 25 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది ఈ సందర్భంలో క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ అనేది ఒక ప్రధాన సమస్య, ఎందుకంటే ఈ వ్యాధి భారతదేశంలో మరణాలు, వైకల్యం సర్దుబాటు చేసిన జీవిత సంవత్సరాలకి ఈ వ్యాధి రెండో ప్రధాన కారణం, సీఓపీడీ నిర్ధారణ చేయబడిన రోగులలో 54 శాతం మందికి వ్యాధి గురించి ఎటువంటి అవగాహన లేదని ఇటీవలి అధ్యయనం వెల్లడించింది. ఈ ప్రపంచ సీఓపీడీ దినోత్సవం సందర్భంగా, వ్యాధి నియంత్రణ, జీవన నాణ్యత, ఆయుర్దాయం మెరుగుపరచడంలో వ్యాధి అవగాహన ప్రధాన పాత్రను హైలైట్ చేస్తూ, 'శ్వాస అనేది జీవితం - ముందుగా చర్య తీసుకోండి' అనే ప్రపంచ థీమ్తో దేశవ్యాప్తంగా వైద్య నిపుణులు ఏకమయ్యారని విజయవాడ సీఓపీడీ పల్మోనాలజిస్ట్ అండ్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ కె. అనిల్ కుమార్ పేర్కొన్నారు.

కొండ ప్రాంతాలను ఆదుకోండయ్యా..!

విశాలాంధ్ర- విజయవాడ(చిట్టినగర్): 47వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను బుధవారంనాడు మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొన్నారు. డివిజన్ లో జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి అధికారులతో చర్చించి, పలు సూచనలుచేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఈ రోజు 47 వ డివిజన్ పరిధిలోని టైనర్ పేట లో కొండప్రాంతం అంతా పర్యటించా మని, స్థానికులు కరెంట్ స్తంభాల సమస్యపై ఇబ్బంది చెప్పారన్నారు. వాటిని త్వరితగతిన అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మెట్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. ర్యాంప్ లు వేస్తున్నామన్నారు. డివిజన్ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. మా దృష్టికి వచ్చినా ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. గతంలో నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసిన వ్యక్తి జలీల్ ఖాన్ అని దుయ్యబట్టారు. మా హయాంలో అంతా అభివృద్ధి పనులేనని అన్నారు. స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రౌండ్ అభివృద్ధి చేశాం కూడా అని యువకులు క్రికెట్ ఆడుతున్నరుఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ గోదావరి గంగా, కురకుల నాగ, దెరంగుల రమణ, జోషి, యరజర్ల మురళి, కాళీ, అయితా కిషోర్, దుర్గాప్రసాద్, శిరం వెంకట్రావు, నన్నం దుర్గ, విజయలక్ష్మి, ఇంద్ర, వెంకటేష్, కామళ్ళ జోజి, రాజేష్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

17, 18 తేదీల్లో కేబీఎన్లో గిరిజన సంక్షేమంపై జాతీయ సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 17, 18 తేదీల్లో 'భారతదేశంలోని గిరిజనుల సంరక్షణ, అభివృద్ధిని విస్తృతం చేసే ప్రస్తుత అవకాశాలు' అంశంపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ను తూనికుంట్ల శ్రీనివాసు బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్, కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగాల ఆధ్వర్యంలో ఈ జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ సౌజన్యంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో గడిచిన దశాబ్దాల కాలంగా గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయన్నారు. వాటిపై చర్చించటంతో పాటుగా వాటిని మరింత విస్తృతం చేయటానికి ఉన్న అవకాశాలుత తదితర అంశాలపై ఈ సదస్సులో చర్చించటం జరుగుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ 17వ తేదీ జరిగే సదస్సు ప్రారంభోత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాసన్, ఏపీ ఉన్నత విద్యా రెగ్యులేటరీ అండ్ మోనటరింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు ఆచార్య పీ విజయప్రకాష్, కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య సూర్యచంద్రరావు తదితరులు ముఖ్యఅతిథులుగా హజరవుతారని వివరించారు. దేశం నలుమూలల నుంచి విద్యావేత్తలు పలువురు ప్రముఖులు ఈ సదస్సులో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, సదస్సు కన్వీనర్ డాక్టర్ సిహెచ్ వేణుబాబు, కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగాధిపతి ఎన్ హేమంత్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు నిత్య చైతన్య దీపికలు : ఎంఈఓ

విశాలాంధ్ర-గంపలగూడెం : పెనుగొలను శాఖా గ్రంథాలయం నందు జరుగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజూ పుస్తక ప్రదర్శన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధి కారులు ఏ. శ్యాంసుందర్రావు, పి.వి.డి.యల్ . నరసింహారావు పాల్గొని పుస్తక ప్రదర్శన ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. యం. క్రిస్టోఫర్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర సమర యోధుల చరిత్ర చదివి మీరు కూడా ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఉపదేశం చేశారు. పఠన ప్రాముఖ్యతను వివరించారు . తదుపరి విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి గేయాలు మరియు పద్యాల పోటీలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ వి .శేషి రెడ్డి, ఉపాధ్యాయులు ఏ.వి నరసింహారావు , ఏం రంగమ్మ , వెంకటేష్, మరియు విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ నిర్వాహకురాలు జె. శ్రీలత పాల్గొన్నారు.

మద్యం రవాణ, నిల్వ, అమ్మకాలపై నిఘా పెట్టండి : కలెక్టర్ డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రభుత్వ నిబంధనలు మేరకు మద్యం పాలసీని ఖచ్చితంగా అమలు చేయడంతో పాటు మద్యం అక్రమ రవాణ, నిల్వలు, అమ్మకాలపై గట్టిగా నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ పాలసీ నిబంధనల అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ స్థానిక కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం పాలసీని ఖచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బెల్టు షాపుల ద్వారా అక్రమ మద్యం అమ్మకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి శౌరి, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ రామకృష్ణప్రసాద్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుబ్బారావు, ఎక్సైజ్ డిపో మేనేజర్ కాశీ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

రెండు నెలల్లో ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు పనులు పూర్తి చేయాలి : సీఎస్

విశాలాంధ్ర- విజయవాడ (వన్ టౌన్): ఇంద్రకీలాద్రిపై గల శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం ఘాట్ రోడ్డు పటిష్టత పనులను రెండు మాసాల్లోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ఇంద్రకీలాద్రిపై గల శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఘాట్ రోడ్డు పటిష్టత పనులపై ఆయన అధికారులతో సమీక్షించారు.భక్తులకు అసౌకర్యం కలగని రీతిలో ఘాట్ రోడ్డు పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేసేందుకు టెండర్ల ప్రక్రియను మొదలు పెట్టాలని ఆదేశించారు.చిన్న ఘాట్ రోడ్డే అయినందున త్వరిత గతిన పటిష్టమైన రాక్ మిటిగేషన్ పనులు చేపట్టాలని అన్నారు. గతంలో తిరుమల కొండ ఘాట్ రోడ్డుపై కొండచర్యలు విరిగిపడి పెద్ద పెద్ద బండరాళ్ళు దిగువ రెండు మూడు వరసల్లో ఘాట్ రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నదని గుర్తు చేశారు.అటువంటి ప్రమాదాలను ముందుగానే తెలుసుకుని అప్రమత్తమై ట్రాఫిక్ ను నియంత్రించేందుకు కొండ చర్యలు విరిగిపడే అవకాశం ఉన్నచోట్ల సెన్సార్లను ఏర్పాటు చేయగా వాటి ద్వారా అలాంటి ప్రమాదాలను రెండు మూడు గంటల ముందుగానే తెలుసుకుని ట్రాఫిక్ ను నియంత్రించి ఆప్రమాదాలను అధికమించడం జరుగుతోందని సిఎస్ జవహర్ రెడ్డి చెప్పారు.అదే రీతిలో ఇంద్రకీలాద్రిపై కూడా అలాంటి అవసరం ఉంటుందేమో పరిశీలన చేయాలని సిఎస్ అధికారులకు సూచించారు. అనంతరం ఇంద్రకీలాద్రిపై మాస్టర్ ప్రణాళిక అమలులో భాగంగా చేపడుతున్నఎలివేటెడ్ క్యూ కాంప్లెక్సు నిర్మాణం,మల్టీలెవెల్ వాహనాల పార్కింగ్ విధానం,శివాలయం పునరుద్ధరణ, ప్రసాదం పోటు నిర్మాణ పనులు మొదలైన పనుల వివరాలను సిఎస్ జవహర్ రెడ్డి దేవాదాయశాఖ అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఈ సమావేశంలో దేవాదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ సుమారు 2కోట్ల రూ.ల అంచనా వ్యయంతో 180 మీటర్ల పొడవున ఈఘాట్ రోడ్డును పటిష్టం చేయనున్నట్టు వివరించారు.అదే విధంగా దేవాలయంలో చేపడుతున్నఇతర అభివృద్ధి పనులను సిఎస్ కు వివరించారు.ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు,విజయవాడ పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఘాట్ రోడ్డు పటిష్టతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఇంకా ఈసమావేశంలో విజయవాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్,శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం ఈఓ కెఎస్.రామారావు,మున్సిపల్ కార్పొరేషన్ సిఇ ప్రభాకరరావు, దేవాదాయ శాఖ ఇఇలు కోటేశ్వరరావు,రమ తదితర అధికారులు పాల్గొన్నారు.